623) లలిత

ప॥ నీవెటు దలచిన నిఖిలము నట్టా । యేవల స్వతంత్రమింతా నీది ॥

చ॥ యేటిపురాకృత మెక్కడికర్మము । దాటక హరి నీదయ గలితే ।
నీటున నన్నియు నీకల్పితములు । పాటించి నీవే పాపగలేవా ॥

చ॥ యెక్కడిజన్మము లెక్కడిమరణము- । లొక్కడవె నీవువొద్దంటే ।
యెక్కువ నిందరి నేలెటివాడవు । యిక్కడ గొలిచితి మితరము లేలా ॥

చ॥ యేది పాపము యేది పుణ్యము । పోదిగ నీవే పొమ్మంటే ।
చేదో డిందుకు శ్రీవేంకటేశ్వర । ఆదెస నిను శరణంటిమి గొంత ॥